www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice
వార్తపత్రిక
శనివారం
09-05-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 127
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేత

## స్పందించిన అధికారులు



హత్నూర, మే 8,(సిరి న్యూస్) :సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ఎల్లమ్మగూడ శివారులోని వడ్డేపల్లి చౌరస్తా వద్ద ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.

3

సిరి ఎఫెక్ట్





# మెదక్ కలెక్టరమ్మపై దుష్ప్రచారం!

ప్రజల కోసమే పరుగులు తీస్తున్న కలెక్టర్ ప్రతిమాసింగ్

- సోషల్ మీడియాలో అధికారిపై టార్గెట్ పోస్టులు
- పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌తో జిల్లాలో కొత్త పరిపాలనకు శ్రీకారం
- ప్రజల కోసం పనిచేస్తే ఇదే బహుమతా..?" అంటూ భావోద్వేగానికి లోనవుతున్న ప్రజలు
- కలెక్టర్‌కు పర్సనల్ లైఫ్ ఉండదా అంటూ సోషల్ మీడియాలోనే కౌంటర్

4

జిల్లా పరిపాలనలో వేగం, పారదర్శకత, ప్రజల సమస్యలపై తక్షణ స్పందన అనే మూడు అంశాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మెదక్ కలెక్టరమ్మ ప్రతిమా సింగ్ పై ఇటీవల సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం జిల్లాలో తీవ్ర చర్చకు దారి తీసింది. సాధారణ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించడం, కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరితో ఓర్పుగా మాట్లాడడం, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వేగంగా క్లియర్ చేయడం ద్వారా ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న జిల్లా పాలనా అధికారిణిని ప్రతిమా సింగ్ పై ఇప్పుడు కొందరు కావాలనే టార్గెట్ చేస్తున్నారనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.

ప్రత్యేక ప్రతినిధి, (సిరిన్యూస్)

# హెచ్చరికలు బేఖాతరు

## మళ్లీ దాడులకు దిగిన అధికారులు

- అక్రమ నీటి దందాపై రెవెన్యూ ఫోకస్
- తెల్లాపూర్‌లో వాటర్ మాఫియాపై అధికారుల యాక్షన్
- రెండు అక్రమ మడ్ ట్యాంకులు ధ్వంసం
- నాలుగు విద్యుత్ కనెక్షన్లు తొలగింపు
- రెండు నీటి ట్యాంకర్ వాహనాలు స్వాధీనం
- పోలీసులకు అప్పగింత

సిరి ఎఫెక్ట్



3




రామచంద్రపురం, మే 8 (సిరి న్యూస్): తెల్లాపూర్ ప్రాంతంలో కొనసాగుతున్న అక్రమ నీటి దందాపై రెవెన్యూ అధికారులు మరోసారి కఠిన చర్యలు చేపట్టారు. గతంలో 'సిరి'లో వరుస కథనాలు వెలువడిన అనంతరం అధికారులు దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ అక్రమ నీటి వ్యాపారం మళ్లీ కొనసాగుతుండటంతో గురు వారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. అధికారుల తనిఖీ ల్లో భాగంగా అక్రమంగా ఏర్పాటు చేసిన రెండు మడ్ ట్యాంకులను జేసీబీల సహాయంతో ధ్వంసం చేశారు.





# భూ బకాసురుల చెరలో రైతుల భూములు!

- వివాదాస్పదంగా మారిన పోతిరెడ్డిపల్లి భూమల వ్యవహారం
- భయ పెట్టి భూములు తీసుకున్నారు..
- డబ్బులు కూడా పూర్తిగా ఇవ్వలేదు
- మీడియా ముందే కన్నీటి పర్యంతమైన బాధిత రైతులు
- జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలి

5

సంగారెడ్డి, మే 8 (సిరిన్యూస్): రైతులను నమ్మించి నట్టేటముంచారు...దశాబ్ధాలుగా భూములను నమ్ముకొని జీవనం సాగిస్తున్న రైతులను భయాందోళనకు గురి చేశారు...దశాబ్ధాలుగా రైతులు సాగు చేసు కుంటున్నఆ భూములపై భూ బకాసురుల కన్ను పడింది...అంతే అనుకున్నదే తడవుగా వారి పథకాన్ని అమలు చేశారు...ప్రభుత్వం భూములను గుంజుకుంటుం దని...వాటిని అమ్ముకోవాలని మాయమా టలు చెప్పి నమ్మించారు...పెద్ద మొత్తంలోనే భూములకు నగదు అంది స్తామని చెప్పి మోసం చేశారు.. తీరా తాము మోసమోయామని, తమకు న్యాయం చేయాలని మీడియా ముందు కన్నీ రుమున్నీ రయ్యారు.. కోట్ల రూపాయల విలువ చేసే భూములను అప్పనంగా కాజేయడానికి కుట్ర చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు

- రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం...
- జిల్లాలో రోజుకు 480 లారీల ధాన్యం తరలింపు
- రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా హమాలీల కొరత.
- జిల్లాలో రెండూ ప్రైవేట్ గోదాములను అద్దెకు తీసుకుని కొనుగోలు
- ధాన్యం తడవకుండా నిల్వ చేసే విధంగా ఏర్పాటు
- ధాన్యం తూకంలో పారదర్శకంగా జరిగేందుకు పటిష్ట చర్యలు
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్



**మెదక్ , మే,08(సిరిన్యూస్)** రైతు సంక్షేమంలో భాగంగా మెదక్ జిల్లాలో 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని,ఈ క్రమంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో సంబంధిత నగదును జమ చేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ కొనసాగించడం జరుగుతుందని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 67,489,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చెసి 62.87 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలని కేంద్రాల నిర్వహకులకు తెలియజేసామన్నారు. ధాన్యం కొనుగోలు, రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా రైస్ మిల్లుల నందు హమాలీల కొరత ఏర్పడిందన్నారు.అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు 15540, తూకం వేసే యంత్రాలు 668 ప్యాడీ క్లీనర్లు 278 తేమ శాతం చూసే మెషిన్లు 664 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని కలెక్టర్ సూచించారు.

# రైతు వ్యతిరేక కలెక్టర్ ను మెదక్ నుంచి బదిలీ చేయాలి

- రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కలెక్టర్ ను సస్పెండ్ చేయాలి
- ధాన్యం బస్తా తో కలెక్టరేట్ ఎదుట రైతుల ఆందోళన
- ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, కలెక్టర్ కు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతుల ఆరోపణ
- రైతులను సముదాయించిన అడిషనల్ కలెక్టర్
- రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ.. ఆందోళన విరమణ



**మెదక్ ప్రతినిధి,మే08(సిరి న్యూస్)** రైతు వ్యతిరేక కలెక్టర్ ను మెదక్ నుంచి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మెదక్ ప్రాంతంలోని రైతులు కలెక్టరెట్ ఎదుట ఆందోళనకు దిగారు.కలెక్టర్ డౌన్ డౌన్ అంటూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు ధాన్యం అరబెట్టి నెలలు గడుస్తున్న ధాన్యం తూకం చేయడం లేదని, తూకం చేసిన ధాన్యన్ని తరలించడంలో కలెక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆయా సమస్యలపై కలెక్టర్ ను కలుద్దామని కలెక్టరెట్ కు వస్తే ఏనాడూ దొరకడం లేదన్నారు. ఫోన్ చేస్తే సైతం కలెక్టర్ స్పందించడం లేదని ఆరోపించారు. జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం రాశులున్నాయని, ఇలాంటి సమయంలో బాధ్యతగా వ్యవహించాల్సిన కలెక్టర్ సెలవు పై వెళ్లడం ఏంటని వారు ప్రశ్నించారు. ఒకవైపు సాయంత్రం కాగానే ఉరుములు మెరుపులతో కూడిన వానలు వస్తున్నాయని, వర్షాలకు ధాన్యం తడిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ఆరోపించారు. అరుగాలం పాటు కష్టపడి పంట పండిస్తే దానిని అమ్ముకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. జిల్లా పాలన అధికారిని గా కలెక్టర్ కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు.రైతులు ఇబ్బందులు పడొద్దు.. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు అంటూ పదేపదే ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావ్ అధికారులను ఆదేశించిన వారి ఆదేశాలను జిల్లా కలెక్టర్ బేఖాతర్ చేయడం ఏంటని రైతులు మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ కు, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో రైతులుగా తాము ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఇతర సమస్యలపై వచ్చిన వారిని కూడా కలెక్టర్ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఇలాంటి కలెక్టర్ మాకొద్దు అంటూ నినదించారు. కలెక్టర్ ను బదిలీ చేసేంతవరకు ఉద్యమిస్తామని రైతులు హెచ్చరించారు.రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ నగేష్, సివిల్ సప్లయ్ డిఎం జగదీశ్, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్ రైతులను సముదాయించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీనివ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమం లో రైతులు నాగరాజు, ఈగ రాజు, రాజు, మల్లేశం, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.





# నేడు రామాయంపేటలో ఎమ్మెల్యే రోహిత్ రావు పర్యటన..

- రెండు గ్రామాల్లో పంచాయతీ భవనాలు ప్రారంభం..
- సిసి రోడ్లు, డ్రైనేజీ కాల్వల శంకుస్థాపన.



**రామాయంపేట, మే 8 (సిరి న్యూస్)** రామాయంపేట మండలంలో శనివారం నాడు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సుడిగాలి పర్యటన చేయనున్నారు. ఎందుకు సంబంధించిన పర్యటన వివరాలను రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు. మండల పరిధిలోని శివాయపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభిస్తారు. సుతారిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం చేస్తారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభిస్తారు. అనంతరం రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న 1 వ వార్డు, 8 వ వార్డు 12 వ వార్డు , 6 వ వార్డు ,11 వ వార్డు,10 వ వార్డు, 5 వ వార్డు,9 వ వార్డు, అలాగే డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారనీ ఆమె తెలిపారు. పార్టీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎమ్మెల్యే ప్రోగ్రాం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నందగోకులం గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం




**రామాయంపేట, (నిజాంపేట)మే 8 (సిరి న్యూస్)** శుక్రవారం నాడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు సర్ జీన్ హేనరీ డునాంట్ గారి బర్త్ డే సందర్భంగా నిజాంపేట మండలం నందగోకులం గ్రామంలో ని ర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. వరల్డ్ రెడ్ క్రాస్ డే ఉత్సవాన్ని జరుపు కోవడం జరుగుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా మన వ్యవస్థాపకులు సర్ జీన్ హేనరీడునాంట్ గారికి నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం నాడు నిజాంపేట మండలం నందగోకులం గ్రామంలో మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, (సూరారం) మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము, అలాగే ఉచిత మందుల పంపిణీ నూతన గ్రామపంచాయతీ భవనము నందగోకులం గ్రామంలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నంద గోకులం గ్రామ సర్పంచ్ లయన్ పి. భాను ప్రకాష్ రెడ్డి కోరిక మేరకు వారి ఆధ్వర్యంలో నందగోకులం గ్రామంలో నిజాంపేట్ ఎస్ ఐ రాజేష్ ప్రారంభించారు. రోగులకు డాక్టర్లు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నిర్వాహకులు తోట శ్రీనివాస్, మ ద్దెల సత్యం, మద్దెల రమేష్, దామోదర్ రావు, సతీష్, అజ్గర్ తిరుపతి,గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి అతిథులకు సన్మానం చేశారు.






# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేత

- స్పందించిన అధికారులు

**హత్నూర, మే 8,(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ఎల్లమ్మగూడ శివారులోని వడ్డేపల్లి చౌరస్తా వద్ద ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్ 509 ప్రభుత్వ భూమిలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే విషయంపై "సిరి" దినపత్రికలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు.. వడ్డేపల్లి చౌరస్తా భూములపై వ్యాపార దందా అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. ఈ వార్తపై స్పందించిన తహసీల్దార్ ఫర్హీన్ షేక్ ఆధ్వర్యంలో శుక్రవారం తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని భూమిని పరిశీలించారు. పరిశీలనలో ప్రభుత్వ భూమిలోనే అక్రమంగా బేస్మిట్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు గుర్తించి




వెంటనే జేసీబీ సహాయంతో నిర్మాణాన్ని కూల్చివేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు

**గుమ్మడిదల, మే 8(సిరి న్యూస్):** మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. మహిళల్లో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ ముందస్తు వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను గుర్తించి చికిత్స అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మధుకర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు ఏఐజి హాస్పిటల్, గ్రానివేల్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది మహిళలకు పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షల నివేదికలను మూడు రోజులలో అందజేయనున్నట్లు వైద్య బృందం వెల్లడించింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సులభంగా చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళల్లో ఆరోగ్య అవగాహన పెంచేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మున్సిపాలిటీ తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని చెప్పారు. వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు భయపడకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ



ప్రాంత మహిళలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాన్యూల్స్ సంస్థ ప్రతినిధి డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి, కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, మురళి, రమేష్, మహేష్, చక్రపాణి, వి.కె., సర్ రెడ్డి పద్మ, తుపాకుల రాధిక, ఆర్ల కిషన్, ఆకుల మాధవి, పొన్నాల ప్రమీల, హెచ్ఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్ లక్ష్మి, ఎంఎల్హెచ్పి కళ్యాణి, ఏఎన్ఎంలు స్వరూప, శంతన, వసుంధర, ఆశా కార్యకర్తలు సేవలు అందించారు.


### 12న అన్నారంలో ఉచిత వైద్య శిబిరం

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం వార్డులో ఈనెల 12వ తేదీన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# హెచ్చరికలు బేఖాతరు.. మళ్లీ దాడులకు దిగిన అధికారులు

- అక్రమ నీటి దందాపై రెవెన్యూ ఫోకస్
- తెల్లాపూర్‌లో వాటర్ మాఫియాపై అధికారుల యాక్షన్
- రెండు అక్రమ మడ్ ట్యాంకులు ధ్వంసం
- నాలుగు విద్యుత్ కనెక్షన్లు తొలగింపు
- రెండు నీటి ట్యాంకర్ వాహనాలు స్వాధీనం
- పోలీసులకు అప్పగింత




**రామచంద్రపురం, మే 8 (సిరి న్యూస్):** తెల్లాపూర్ ప్రాంతంలో కొనసాగుతున్న అక్రమ నీటి దందాపై రెవెన్యూ అధికారులు మరోసారి కఠిన చర్యలు చేపట్టారు. గతంలో 'సిరి'లో వరుస కథనాలు వెలువడిన అనంతరం అధికారులు దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ అక్రమ




నీటి వ్యాపారం మళ్లీ కొనసాగుతుండటంతో గురువారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. అధికారుల తనిఖీల్లో భాగంగా అక్రమంగా ఏర్పాటు చేసిన రెండు మడ్



ట్యాంకులను జేసీబీల సహాయంతో ధ్వంసం చేశారు. నీటి సరఫరా కోసం అక్రమంగా వినియోగిస్తున్న నాలుగు విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. అదేవి



ధంగా అక్రమ నీటి రవాణాకు ఉపయోగిస్తున్న రెండు నీటి ట్యాంకర్ వాహనాలను స్వాధీనం చేసుకుని కొల్లూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. స్థానికుల సమాచారం మేరకు కొంతకాలంగా తెల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నీటిని సేకరించి ట్యాంకర్ల ద్వారా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో అధికారులు చర్యలు తీసుకున్న తర్వాత కూడా అధికారులు వెళ్లగానే మళ్లీ అదే కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నీటి దందాపై ఇకపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ నీటి వ్యాపారం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.








# మెదక్ కలెక్టరమ్మపై దుష్ప్రచారం!

## ప్రజల కోసమే పరుగులు తీస్తున్న కలెక్టర్ ప్రతిమాసింగ్

- సోషల్ మీడియాలో అధికారిపై టార్గెట్ పోస్టులు
- పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌తో జిల్లాలో కొత్త పరిపాలనకు శ్రీకారం
- ప్రజల కోసం పనిచేస్తే ఇదే బహుమతా..?" అంటూ భావోద్వేగానికి లోనవుతున్న ప్రజలు
- కలెక్టర్‌కు పర్సనల్ లైఫ్ ఉండదా అంటూ సోషల్ మీడియాలోనే కౌంటర్

**ప్రత్యేక ప్రతినిధి, మే 8(సిరి న్యూస్)** జిల్లా పరిపాలనలో వేగం, పారదర్శకత, ప్రజల సమస్యలపై తక్షణ స్పందన అనే మూడు అంశాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మెదక్ కలెక్టరమ్మ ప్రతిమా సింగ్ పై ఇటీవల సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం జిల్లాలో తీవ్ర చర్చకు దారి తీసింది. సాధారణ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించడం, కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరితో ఓర్పుగా మాట్లాడడం, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వేగంగా క్లియర్ చేయడం ద్వారా ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న జిల్లా పాలనా అధికారిణిని ప్రతిమా సింగ్ పై ఇప్పుడు కొందరు కావాలనే టార్గెట్ చేస్తున్నారనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.



జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని రెవెన్యూ, భూ సమస్యలు, సంక్షేమ పథకాల ఫైళ్లు, పింఛన్లు, ధరణి సంబంధిత సమస్యలు, ప్రజల ఫిర్యాదులు వంటి అంశాలపై కలెక్టరమ్మ ప్రతిమా సింగ్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ప్రజలు చెబుతున్నారు. ప్రతి ఫైల్‌ను స్వయంగా పరిశీలిస్తూ అధికారులతో సమీక్షలు నిర్వహించడం వల్ల అనేక పెండింగ్ వ్యవహారాలు క్లియర్ అవుతున్నాయని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రజలకు ఇప్పుడు తక్కువ సమయంలో పరిష్కారం లభిస్తోందని అంటున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల సమస్యలు వింటూ, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం ద్వారా కలెక్టరమ్మ ప్రతిమా సింగ్ ప్రజల మనసులు గెలుచుకున్నారని స్థానికులు చెబుతున్నారు. కేవలం కార్యాలయంలోనే కాకుండా గ్రామాల్లో పర్యటిస్తూ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, సాగునీటి ప్రాజెక్టులు పరిశీలించడం ద్వారా పరిపాలనలో చురుకుదనం తీసుకువచ్చారని అధికారులు సైతం అంగీకరిస్తున్నారు. అయితే ఇదే సమయంలో సోషల్ మీడియాలో కలెక్టరమ్మ ప్రతిమా సింగ్ పై వ్యక్తిగత విమర్శలు, వ్యంగ్య పోస్టులు, అనవసర ప్రచారం పెరగడం వివాదానికి దారితీస్తోంది. ముఖ్యంగా ఆమె అధికార పనితీరును పక్కనబెట్టి వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేస్తూ పోస్టులు రావడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "రోజుకు 14 నుంచి 16 గంటలు ప్రజల కోసం పని చేస్తున్న అధికారిణికి కూడా కుటుంబం ఉంటుంది కదా..?", "ప్రజల కోసం కష్టపడితే ఇదేనా ప్రతిఫలం..?" అంటూ సోషల్ మీడియాలోనే పలువురు నెటిజన్లు స్పందిస్తున్నారు. కొంతమంది సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ, "జిల్లాలో పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫైళ్లు క్లియర్ అవుతున్నాయి. అధికారులపై క్రమశిక్షణ పెరిగింది. ఇలాంటి సమయంలో కొందరు కావాలనే సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అధికారిణి ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారు" అని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఆలస్యంగా ఉన్న ఫైళ్లపై కఠినంగా వ్యవహరించడం, అవినీతిపై రాజీ పడకపోవడం వల్ల కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే చర్చ కూడా జరుగుతోంది. జిల్లా కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా కలెక్టరమ్మకు మద్దతుగా ప్రజలు మాట్లాడుతున్నారు. "సాధారణ వ్యక్తి కార్యాలయానికి వెళ్తే వినిపించే అధికారులు చాలా అరుదు. కానీ కలెక్టరమ్మ నేరుగా సమస్య వింటున్నారు. ఇలాంటి అధికారులను ప్రోత్సహించాలి కానీ బద్నాం చేయకూడదు" అని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు. మహిళా అధికారిణులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సమాజానికి మంచిది కాదని మహిళా సంఘాలు కూడా అభిప్రాయపడుతున్నాయి. మరోవైపు సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులపై అధికారులు కూడా అప్రమత్తమైనట్లు సమాచారం. అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజా ప్రతినిధులు, సామాజిక వర్గాలు కూడా ఈ వ్యవహారంపై స్పందిస్తూ, "విమర్శలు ఉండొచ్చు.. కానీ అవి విధానాలపై ఉండాలి. వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేయడం సరైంది కాదు" అని పేర్కొంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో "ప్రజల కలెక్టరమ్మ"గా గుర్తింపు పొందిన ఈ అధికారిణిపై జరుగుతున్న సోషల్ మీడియా ప్రచారం పెద్ద చర్చకు దారితీసింది. ఒకవైపు ఆమె పనితీరును ప్రశంసిస్తున్న ప్రజలు.. మరోవైపు సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం.. ఈ రెండు అంశాలు ఇప్పుడు జిల్లా రాజకీయ, సామాజిక వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.







# భూ బకాసురుల చెరలో రైతుల భూములు!

- వివాదాస్పదంగా మారిన పోతిరెడ్డిపల్లి భూమల వ్యవహారం
- భయపెట్టి భూములు తీసుకున్నారు..
- డబ్బులు కూడా పూర్తిగా ఇవ్వలేదు
- మీడియా ముందే కన్నీటి పర్యంతమైన బాధిత రైతులు
- జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలి

**సంగారెడ్డి, మే 8 (సిరిన్యూస్):** రైతులను నమ్మించి నట్టేటముంచారు...దశాబ్దాలుగా భూములను నమ్ముకొని జీవనం సాగిస్తున్న రైతులను భయాందోళనకు గురి చేశారు...దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్నఆ భూములపై భూ బకాసురుల కన్ను పడింది...అంతే అనుకున్నదే తడవుగా వారి పథకాన్ని అమలు చేశారు... ప్రభుత్వం భూములను గుంజుకుంటుందని...వాటిని అమ్ముకోవాలని మాయమాటలు చెప్పి నమ్మించారు...పెద్ద మొత్తంలోనే భూములకు నగదు అందిస్తామని చెప్పి మోసం చేశారు..తీరా తాము మోసమోయామని, తమకు న్యాయం చేయాలని మీడియా ముందు కన్నీరుమున్నీరయ్యారు..కోట్ల రూపాయల విలువ చేసే భూములను అప్పనంగా కాజేయడానికి కుట్ర చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి భూముల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి పట్టణ పరిధిలోని పోతిరెడ్డిపల్లి సర్వే నంబర్లు 153, 154, 155లో పేద రైతుల భూముల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. దశాబ్దాలుగా ఆ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నిరుపేద రైతులు తమకు మోసం జరిగిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూముల విలువ ఒక్కసారిగా పెరగడంతో కొందరు భూ దందాదారులు పేద రైతులను టార్గెట్ చేసి మోసపూరితంగా భూములు కాజేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధిత రైతుల కథనం ప్రకారం.. సాగర్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి "ప్రభుత్వం మీ భూములను స్వాధీనం చేసుకోబోతోంది.. ఇప్పుడే అమ్మకపోతే నష్టపోతారు" అంటూ రైతులను భయాందోళనలకు గురిచేశారని తెలిపారు. ఈ క్రమంలో తక్కువ ధరలకు భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఎకరానికి కోటి 20 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి, కేవలం 70 లక్షలు మాత్రమే చెల్లించారని, మరికొందరికి ఆ మొత్తాన్ని కూడా పూర్తిగా ఇవ్వలేదని బాధితులు వాపోయారు. తమకు జరిగిన అన్యాయంపై స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ దశరథ్ రెడ్డిని ఆశ్రయించగా, ఆయన బాధిత కుటుంబాలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా రైతులు మీడియా ముందే కన్నీటి పర్యంతమయ్యారు. "మా జీవనాధారం అయిన భూములు పోయాయి.. ఇప్పుడు మేమెలా బతకాలి" అంటూ విలపించారు.

### 80 కుటుంబాలకు తీరని నష్టం...

సుమారు 50 ఎకరాల భూమికి సంబంధించిన ఈ వ్యవహారంలో దాదాపు 80 కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని బాధితులు తెలిపారు. భూములు తీసుకున్న తర్వాత కూడా మిగిలిన డబ్బులు ఆరు నెలల్లో ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు చెల్లించలేదని ఆరోపించారు. అంతేకాకుండా తమ భూములపై డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి ఇతరులకు విక్రయించారని కూడా సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కౌన్సిలర్ దశరథ్ రెడ్డి.. "న్యాయవాదులమని చెప్పుకుంటూ నోటీసులు పంపించి, ప్రభుత్వం భూములు గుంజుకుంటుందని పేద రైతులను భయపెట్టారు. ఇదంతా పక్కా ప్రణాళికతో చేసిన మోసం. రైతులకు జరిగిన అన్యాయంపై ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటాం" అని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని, త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి పూర్తి వివరాలు తెలియజేసి బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని తెలిపారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు.

# కానుకుంటలో వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

- కానుకుంట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు
- వేద మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ట
- అమ్మవారి దర్శనం కోసం పోటెత్తిన భక్తజనం

**గుమ్మడిదల(కానుకుంట), మే 8 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కానుకుంట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, గ్రామ పురోహితులు గురుమంచి రామశర్మ మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. బసవ కళ్యాణ్ సదానంద పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామివారు గర్భగుడిలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. డప్పు వాయిద్యాలు, బోనాలు, హారతులతో భక్తుల ఘన స్వాగతం ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని



అమ్మవారి విగ్రహాలను గ్రామ వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జైజైధ్వానాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళలు బోనాలు, హారతులతో అమ్మవారిని భక్తిపూర్వకంగా ఆహ్వానించగా, యువత సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి అనుగ్రహని పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సురేష్, కోశాధికారి సురేష్ సభ్యులు మహేష్, శేఖర్, నాగరాజు, యాదగిరి, ప్రభాకర్, నాగరాజు, శంకర్, పెంటేష్, నాగులు, ముదిరాజ్ సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### గ్రామమంతా పండుగ వాతావరణం



భక్తులతో కళకళలాడిన వీధులు గత వారం రోజులుగా కానుకుంట గ్రామంలో పండుగ సందడి నెలకొంది. ఆలయమంతా విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, గ్రామ ప్రజలు భక్తి భావంతో మహోత్సవ ఏర్పాట్లలో పాల్గొన్నారు. భక్తజనాల రాకపోకలతో గ్రామం సందడిగా మారింది.

### గ్రామ ప్రజలకు క్షేమం, సుభిక్షంగా ఉండాలి

పెద్దమ్మ తల్లి గ్రామ ప్రజలకు క్షేమం సుభిక్షం గా ఉండే విధంగా చూడాలని కానుకుంట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి రాజు, మత్స్యశాఖ అధ్యక్షులు రాములు, ముదిరాజ్ సంఘం పెద్దలు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కటాక్షంతో గ్రామంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు, ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలతో పాటు గ్రామ ప్రజలందరికీ సంఘం పెద్దలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.